మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :65 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 01-08-2024 పేజీలు :4 వెల : 2రూ



## తెలంగాణ కొత్త గవర్నర్ గా జిష్ణు దేవ్ వర్మ ప్రమాణ స్వీకారం

నమస్తే హైదరాబాద్ : తెలంగాణ గవర్నర్‌గా ప్రమాణం చేశారు జిష్ణుదేవ్ వర్మ. రాజ్‌భవన్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి నాలుగోవ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మ%ౌ% తెలంగాణ రాష్ట్రానికి నాలుగవ గవర్నర్‌గా ప్రమాణం చేశారు. రాజ్‌భవన్ వేదికగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే.. జిష్ణుదేవ్ వర్మతో ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, బీజేపీ నుంచి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పలువురు నేతలు హాజరయ్యారు. అంతకుముందు హైదరాబాద్ చేరుకున్న గవర్నర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. అధికారులతో కలిసి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో గవర్నర్‌ను రిసీవ్ చేసుకున్నారు. శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు గవర్నర్. అనంతరం పలువురు కిషన్ రెడ్డి సహా మంత్రులు గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇక 1957 ఆగస్టు 15న త్రిపురలోని రాజకుటుంబంలో జన్మించారు జిష్ణుదేవ్ వర్మ. రామ జన్మభూమి ఉద్యమ సమయం1990లో ఆయన బీజేపీలో చేరారు. అప్పటి నుంచి పార్టీకి విధేయుడిగా ఉంటూ వస్తున్నారు. 2018 నుంచి 2023 వరకు త్రిపుర డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. త్రిపుర ప్రభుత్వంలో మంత్రిగానూ ఆయన సేవలందించారు. విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు. అంతేకాదు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్‌గా పనిచేశారు జిష్ణుదేవ్ వర్మ. ఇక గత సంవత్సరం జరిగిన త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. తాజాగా బీజేపీ నేతృత్వం లోని కేంద్ర సర్కారు గవర్నర్ పదవిని కట్టబెట్టింది.

## సభలో అక్కాతమ్ముళ్ల లడాయి..!



నమస్తే హైదరాబాద్ : వెనకున్న అక్కలను నమ్మొద్దు.. మోసం చేస్తారన్న సీఎం రేవంత్‌రెడ్డి మాటలకు.. 'నేనేం మోసం చేశా.. నన్నెందుకు టార్గెట్ చేస్తున్నారు' అంటూ కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు సబితా ఇంద్రారెడ్డి. దీనికి సమాధానంగా 'ఎందుకు అలా అన్నానంటే' అంటూ వివరణ ఇచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. సీఎం రేవంత్‌రెడ్డికి సభ మొత్తం సపోర్టుగా నిలబడితే.. సబితకు మద్దతుగా బీఆర్‌ఎస్ సభ్యులు పోడియం వరకు వచ్చేశారు. అయితే.. సబితాను ఎందుకు అలా అనాల్సి వచ్చిందో, సీఎం రేవంత్‌రెడ్డి మనసులోని ఆవేదనేంటో తనకు తెలుసంటూ కౌంటర్ ఇచ్చారు మంత్రి సీతక్క. మంత్రి కేటీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి చేసిన సూచన కరెక్టేనంటూ గతంలో జరిగిన ఓ సంఘటనను సభలో వివరించి చెప్పారు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క. అక్కతమ్ముళ్ల మధ్య

2లో

## భట్టి ఏనాడూ చెప్పుకోలేదు!



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జూలై 31 "డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఏనాడూ తన సామాజిక వర్గం పేరు చెప్పుకోలేదు.. వాడుకోలేదు. కానీ నిండు సభలో తాను దళితుడిననే పదం వాడారంటే ఆయన ఎంత బాధతో మాట్లాడారో అర్థం అవుతుంది" అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీలో బుధవారం దుద్దిళ్ల మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తనకు జరిగిన అన్యాయంపై ఐదేళ్ల తర్వాత మొదటి సారి భట్టి నోరు విప్పారని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ నేతలు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు.

## ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం..

### శాసనసభ రేపటికి వాయిదా



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ : శాసనసభ రేపటికి వాయిదా పడింది. ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలిపిన అనంతరం గురువారం ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. బుధవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగా, ద్రవ్య వినిమయ బిల్లుపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చర్చ ప్రారంభించారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను మరోసారి గుర్తు చేస్తూ, ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ఎత్తిచూపుతూ కేటీఆర్ ప్రసంగం కొనసాగింది. ఇక కేటీఆర్ ప్రసంగానికి అధికార పార్టీకి చెందిన సభ్యులు పలువురు అడ్డు తగిలారు. అయినప్పటికీ కేటీఆర్ ఏ మాత్రం తగ్గకుండా కాంగ్రెస్ సర్కార్ మోసాలను ఎండగట్టారు. ఇక సభలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. తనను ఎందుకు

2లో

## కొందరు ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దు!



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జూలై 31(ఆంధ్రజ్యోతి): సమయం, సందర్భాన్ని బట్టి కొందరు ఎమ్మెల్యేల సభ్యత్వాలూ రద్దు కావచ్చునని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ తొలి శాసనసభలో గవర్నర్ ప్రసంగం సందర్భంగా కుర్చీలో నుంచి లేచి నిలుచున్నారన్న కారణంతో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్ సభ్యత్వాలను రద్దు చేశారని, అప్పుడు వారు స్పీకర్ పోడియం వద్దకు కూడా వెళ్లలేదని.. 2014 నుంచి 2018 వరకూ ఏ ఒక్క సమావేశంలోనూ తనను ఉండనీయ లేదని, సభకు వచ్చిన వెంటనే తీసుకెళ్లి బయటకు తోసేశారని గుర్తు చేశారు. ఇప్పుడూ సభ్యుల శాసనసభ సభ్యత్వాలను స్పీకర్ రద్దు చేసినా చెయ్యవచ్చున్నారు. సభలో సస్పెన్షన్లు, బహిష్కరణలు, మార్షల్స్ అవసరం రావద్దనే తాను కోరుకుంటున్నానన్నారు. అసెంబ్లీలోని తన చాంబర్లో బుధవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన రేవంత్.. శాసనసభ సభ్యత్వాల రద్దుపై బీఆర్‌ఎస్ నేతలకు పరోక్ష హెచ్చరికలు జారీ చేశారు. 'ఈ సంప్రదాయం మన దగ్గర ఇప్పటికే వచ్చింది కదా?' అని వ్యాఖ్యానించారు. శాసనసభలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన రకరకాల సంప్రదాయాల్లో ఏ సంప్రదాయాన్నయినా మనం తీసుకోవచ్చునన్నారు. అలాగే.. "నన్ను కాంగ్రెసలోకి రమ్మని ఆహ్వానించిన సబితక్క.. నాకు

2లో

## బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం నీచమైన వ్యాఖ్యలు..



నమస్తే హైదరాబాద్ : బీఆర్‌ఎస్ సీనియర్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిపై సీఎం చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా దిష్టిబొమ్మల దహనానికి బీఆర్‌ఎస్ పిలుపునిచ్చింది. తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావని.. ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ.. జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తనస్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కోరారు. సుదీర్ఘకాలం పాటు ప్రజల మన్ననలు అందుకుంటూ కార్యకర్తల ఆశీర్వాదంతో, అనేక త్యాగాలతో ప్రజలకు సేవ చేస్తున్న ఇద్దరు సీనియర్ మహిళ సభ్యులపై, అహంకారంతో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆడబిడ్డలందరి మనసులను నొప్పించాయని.. జీవితంలో ఎదగాలనుకుంటున్న ప్రతి ఒక్క మహిళకు, ఆడబిడ్డకు ఈ వ్యాఖ్యలు అవమానకరమని కేటీఆర్ అన్నారు. అధికారం,

2లో

## ఆర్ అండ్ బీ శాఖలో బదిలీలు పూర్తి..




నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జూలై 31 రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖలో అధికారుల బదిలీల ప్రక్రియ బుధవారం పూర్తయింది. 40శాతం మేర సిబ్బందినే బదిలీ చేయాలన్న నిబంధనతోపాటు స్పౌజ్ కోటా, వికలాంగులు, ఏడాదిలో పదవీ విరమణ పొందే వారితోసహా ఇతర నిబంధనలను పాటిస్తూ అధికారులు బదిలీ ప్రక్రియను పూర్తిచేశారు. ఇందులో భాగంగా 24 మంది ఈఈలు, 86 మంది డిప్యూటీ ఈఈలు, ఏఈఈ/ఏఈలు మల్టీజోన్-1లో 71 మంది, మల్టీజోన్-2లో 76 మంది, ఎలక్ట్రికల్ విభాగంలో 2పోస్టులు.. మొత్తం 259 మంది బదిలీ అయ్యారు. మరోవైపు అటవీశాఖలోనూ అ?ధికారుల బదిలీ ప్రక్రియ పూర్తయింది. జిల్లా అటవీ అధికారులు (డీఎఫవో), అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (ఏసీఎఫ)ల స్థాయిల్లో 20మంది

2లో

# ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం.. శాసనసభ రేపటికి వాయిదా

టార్గెట్ చేస్తున్నారంటూ సబిత సీఎం రేవంత్‌ను నిలదీశారు. ఇక సీఎం మాటలకు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు కూడా వంతపాడారు. గందరగోళ పరిస్థితుల నడుమ సభను పది నిమిషాల పాటు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

మళ్లీ తిరిగి సభ మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ప్రారంభమైంది. సబితా ఇంద్రారెడ్డికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుపట్టారు. స్పీకర్ వినిపించుకోకుండా అధికార సభ్యుడు గడ్డం వివేక్‌కు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియంలోకి వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. సబితకు మైక్ ఇచ్చేందుకు సుముఖంగా లేని ప్రభుత్వం.. చివరకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించుకుంది. అనంతరం సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

## కొందరు ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దు!

అండగానిలబడకుండా బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిందంటే ఈ తమ్ముణ్ని అనాథను చేసినట్లే కదా?" అని సీఎం వ్యాఖ్యానించారు. అలాగే 2018 ఎన్నికల్లో సునీతక్క తరఫున ప్రచారానికి వెళితే అప్పటి ప్రభుత్వం తనపై రెండు కేసులు పెట్టించిందన్నారు. కౌడిపల్లి, నర్సాపూర్ పోలీస్ స్టేషన్లలో ఆ కేసులు ఇప్పటికీ ఉన్నాయన్నారు. తాను కేసుల చుట్టూ తిరుగుతూ ఉంటే.. సునీతక్క మాత్రం మహిళా కమిషన్ చైర్మన్ పోస్టు తీసుకుని, ఆ తర్వాత ఎమ్మెల్యే కూడా అయ్యారన్నారు. అక్కల మాట నమ్మి మోసపోవద్దనే తాను శాసనసభలో కేటీఆర్‌కు చెప్పానని, వారి పేర్లు ఎక్కడా ప్రస్తావించలేదని వివరించారు. రేవంత్‌ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకువచ్చినందుకు తన కొడుకుకు రాజేంద్రనగర్ టిక్కెట్టు రాకుండా ఉత్తమ్ అడ్డుపడ్డారన్న సబిత వ్యాఖ్యలపై స్పందిస్తూ.. అప్పుడు పొత్తులో భాగంగా రాజేంద్రనగర్ సీటు టీడీపీకి కేటాయించారని గుర్తు చేశారు.

## సభలో అక్కాతమ్ముళ్ల లడాయి..!

జరిగిన లడాయితో సభ మొత్తం హొరెత్తిపోయింది. సబితకు సమాధానం చెప్పుకునే అవకాశం ఇవ్వాలంటూ పోడియంను చుట్టుముట్టే ప్రయత్నం చేశారు బీఆర్ఎస్ సభ్యులు. ఎంఐఎం కూడా సబితకు ఛాన్స్ ఇవ్వాలనే కోరింది. కాని, సభ ఆర్డర్‌లో లేకపోవడంతో స్పీకర్ ప్రసాద్.. అసెంబ్లీని వాయిదా వేశారు. అయినా సరే.. రచ్చ ఆగలేదు. బయటికొచ్చిన సబిత ఇంద్రారెడ్డి.. మీడియా ముందు మరోసారి కంటతడి పెట్టుకున్నారు. సబితకు తోడుగా మాజీ మంత్రులు కేటీఆర్, సునీత లక్ష్మారెడ్డి కూడా మాట్లాడారు. సభను వాయిదా వేయడం.. బయటికొచ్చిన తరువాత బీఆర్ఎస్ సభ్యులు మీడియా ముందుకు రావడంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా కౌంటర్స్ ఇచ్చారు. మరోవైపు సభలో సబిత ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేస్తోంది బీఆర్ఎస్. సబితకు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని కూడా పట్టుబడుతోంది.

## బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం నీచమైన వ్యాఖ్యలు..

అహంకారంతో రేవంత్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలను తెలంగాణ సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉన్నదన్న కేటీఆర్.. రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా గురువారం ఆయన దిష్టిబొమ్మల దహనానికి పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయాలని కేటీఆర్ కోరారు.

## ఆర్ అండ్ బీ శాఖలో బదిలీలు పూర్తి..

అధికారులకు స్థానచలనం కలిగింది. వీరిలో 8 మంది డిప్యూటీ కన్జర్వేటర్లు, 12 మంది అసిస్టెంట్ కన్జర్వేటర్లున్నారు. వీరు బుధవారం బాధ్యతలు చేపట్టారు. కాగా ఉద్యోగుల బదిలీలకు ఇచ్చిన గడువు బుధవారంతో ముగియడంతో ఆగస్టు 1వ తేదీ నుంచి బదిలీలపై నిషేధం విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## పదవీ విరమణ పొందిన సిబ్బందికి ఆత్మీయ సన్మానం



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషనలలో పనిచేస్తున్న 8 పోలీసు అధికారులు పదవీ విరమణ చేసారు. సైబరాబాద్ హాఆధ్వర్యంలో హాపనిచేస్తున్న చేవెళ్ల,దుండిగల్,సైబరాబాద్ ఆవరణలోని హాపోలీస్ స్టేషన్ లలో హావిధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు బుధవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా వారిని సైబరాబాద్ జాయింట్ కమీషనర్ హాడి.జోయెల్ డేవిడ్ ఘనంగా హాసత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగరీత్యా పదవీ విరమణ సహజమని, ఇన్నిరోజులు ఉద్యోగరీత్యా బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారికి అందాల్సిన పారితోషికాలకు సంబంధించిన పత్రాలు, బెనిఫిట్ ఫండ్ నగదును అందించారు.ఈ కార్యక్రమంలో అధికారులు అడిషనల్ డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ (అడ్మిన్) రవిచందన్ రెడ్డి, ఎస్టేట్ అధికారి ఆర్ఐ హాహిమాకర్,ఏఎస్ఐ , కో-ఆపరేటివ్ సొసైటీ ఇంచార్జి %+%. మల్లేశం పాల్గొన్నారు.

## నాగారం నూతన ఎస్ ఐ గా ఐలయ్య




నాగారం, నమస్తే హైదరాబాద్ :(జులై 31) నాగారం మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఐ గా ఐలయ్య బాధ్యతలు స్వీకరించారు. గతంలో నల్గొండ సిసిఎస్ లో ఎస్సైగా పనిచేసి బదిలీపై నాగారం పోలీస్ స్టేషన్ కి వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన వెంకట్ రెడ్డి బదిలీపై నల్గొండ బెటాలియన్ కి వెళ్లినట్లు తెలిపారు.

## నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్ గా గోపగాని రమేష్ గౌడ్




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 31: సూర్యాపేట జిల్లా జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్మన్ గా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన గోపగాని రమేష్ గౌడ్ ను నియమిస్తూ హైదరాబాద్ లోని తెలంగాణ సారసత్వ పరిషత్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఎన్సీఆర్సీ జాతీయ చైర్మన్ డాక్టర్ ఎంవీఎల్.నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ నియామాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. జిల్లాలోని వినియోదారులు వివిధ రకాల వస్తువుల కొనుగోలు సమయంలో ఎలాంటి అన్యాయాలకు గురికాకుండా తగిన అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వినియోగదారులు మోసపోతే కన్స్యూమర్ ప్రోటెంక్షన్ రైట్ యాక్ట్ వినియోగించుకొని న్యాయం పొందాలన్నారు. తన నియామకానికి సహకరించిన కన్స్యూమర్ రైట్ కమిషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదకరంగా ఉన్న పోళ్లను తీసివేసి కొత్త పోల్ను వేయించిన 20 వ వార్డు కౌన్సిలర్...

నమస్తే హైదరాబాద్ : 20వ వార్డులో ఎలక్ట్రికల్ సమస్యలపై వార్డు పర్యట చేసిన ఎలక్ట్రికల్ డి ఈ .. అవసరమున్న చోట కొత్తపోళ్లను మరియు ఐరన్ పోల్ను తీసివేయాలని అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది మరియులిలిప్రమాదకరంగా ఉన్న పోళ్లను తీసివేసి కొత్త పోల్ను పచ్చల హేమలత జగన్మోహన్కౌన్సిలర్ ఆధ్వర్యంలో దగ్గరుండి వేయించిన ఎలక్ట్రికల్ డి ఈ మరియు ఏఈ, ఈ సందర్భంగా కౌన్సిలర్ గారు మాట్లాడుతూ మా వార్డు ప్రజల తరఫున మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాములిఅని20 వ వార్డ్ కౌన్సిలర్ పచ్చల హేమలత జగన్మోహన్ తెలిపారు.

## పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ కు చెందిన రైల్వే ట్రైన్ డ్రైవర్గా ఎన్నో సేవలు చేసి పిల్లి ప్రభాకర్ పదవి విరమణ అయిన సందర్భంగా వారికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి బాబు సత్యవరం మధుకర్ వంశీ మరియు రిటైర్డ్ రైల్వే ఎంప్లాయ్ బర్ల వెంకటేశ్వర్లు మాతంగి దేవదాసు వెంకటస్వామి కుమార్ రవీందర్ మరియు ఈ కార్యక్రమంలో రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు .

## పొలంలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రైతులు, రైతు కూలీలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూలై 31: తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు,రైతు కూలీల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో యువ కాంగ్రెస్ నాయకులు, రైతుల ఆధ్వర్యంలో రుణ మాఫీ సంబరాలు నిర్వహించారు. రైతు తన పొలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే మందుల సామేల్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.యువ కాంగ్రెస్ నాయకులు కొండగడుపుల నవీన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ గారు మాటలతో కోటలు కట్టి రైతులను,నిరుద్యోగులను మభ్యపెట్టి దశాబ్ద కాలం అధికారం చేపట్టి మోసం చేశారని అన్నారు. వారు రైతు రుణ మాఫీ ఇదిగో అదిగో చేస్తున్నామంటూ ఎన్నికల ముందు రైతుల సెల్ ఫోన్ లకు మెసేజ్ లకే పరిమితం అయ్యారని అన్నారు.కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూశారని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడపడం కోసం కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దాంట్లో భాగంగా భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి 3600 చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు .ప్రజా సంక్షేమానికి మారుపేరుగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని గత చరిత్రలు చెబుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కొండగడుపుల ఎల్లయ్య, బొంకూరి బిక్షం, బొంకూరి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెపాక సుమన్, బొంకూరి రంజిత్, మరికంటి అశోక్, రైతు కూలీలు తడకమల్ల నర్సమ్మ, తడకమల్ల సంధ్య, బొంకూరి జయమ్మ, పద్మ, అనిత, సుజాత, సునీత, లక్ష్మమ్మ,సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

## ముఖ్యమంత్రిని కలిసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 31: తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని బుధవారం హైదరాబాద్ అసెంబ్లీ లో సీఎం కార్యాలయం లో కలిసి తుంగతుర్తి లో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మించాలని మరియు తుంగతుర్తి, అడ్డగూడూరు మండల కేంద్రాలలో పారిశ్రామిక శిక్షణ కళాశాలను(ఐ టి ఐ కళాశాల)మంజూరు చేయాలని అలాగే మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో కోర్టు మంజూరి చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత మంత్రులు మరియు అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని భరోసనిచ్చారు.

# పేద ప్రజల గుండెచప్పుడు కామ్రేడ్ లింగన్న

## కొత్తపల్లి శివకుమార్ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూలై 31: పీడిత ప్రజల పెన్నిధి, పేద ప్రజల గుండెచప్పుడు కామ్రేడ్ లింగన్న ఐదవ వర్ధంతి సందర్భంగా లెనిన్ నగర్ లో మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ పునేం లింగన్న చిన్నప్పటినుండే అజ్ఞాతంలో దళాలతో తిరిగి తాను దలకమాండర్ గా ఎదిగాడు అని అన్నారు. అనునిత్యం పేదలకు కూడు నీడ గూడు కావాలని తపించిన విప్లవ వీరుడు లింగన్న అన్నారు. ఆదివాసుల కోసం పోడు కొట్టి కోయలకు పంచి గ్రామాలకు గ్రామాలు నిర్మించి ప్రతి ఆదివాసికి, దళితులకు పేదలకు ఇల్లు నిర్మించి పార్టీ ఆధ్వర్యంలో పేదలకు భూములు పంచిన మహోన్నత విప్లవకారుడు కామ్రేడ్ లింగన్న అని అన్నారు. అలాంటి లింగన్నను నరహంతక కేసిఆర్ బూటకపు ఎన్కౌంటర్ చేయించి మరోసారి రాజ్యం యొక్క నైజంను చాటుకున్నారు అని అన్నారు. అలాంటి లింగన్న స్ఫూర్తితో పేద ప్రజల కోసం ముందుండి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా




ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ,ఉపాధ్యక్షులు సూరం రేణుక,సహాయ కార్యదర్శి జయమ్మ,పార్టీ నాయకులు చిత్తలూరి లింగన్న,ఐఎఫ్టియు జిల్లా నాయకులు వాజీద్, వీరబాబు, సురేష్,పద్మ,గుండగాని వెంకన్న, బాలస్వామి, మోహన్, మీనాక్షి, పుప్పాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు,సైబర్ నేరాలపై విద్యార్థినీలు అవగాహన కలిగి ఉండాలి





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 31: ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న మహిళలపై అఘాయిత్యాలు ఆన్లైన్ మోసాలు సైబర్ నేరాల పట్ల విద్యార్థినీలు అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ అన్నారు. తుంగతుర్తి పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత రక్షణ, సైబర్ క్రైం, ఆన్‌లైన్ మోసాలు అంశాలపై బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు సుమారు 700 మంది విద్యార్థినిలకు తుంగతుర్తి సీఐ శ్రీనివాస్ నాయక్, ఎస్ఐ ఏడుకొండలు, షీ టీం ఎస్సై నీలిమ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%% మహిళలపై అత్యాచారాలు విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థినిలు ఈవ్ టీజింగ్ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలని ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్ ,ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని కోరారు. మహిళలకు విద్యార్థినిలకు రక్షణ కోసమే షీ టీం ఏర్పాటు చేశాం అని అన్నారు. గురుకుల పాఠశాల మరియు కళాశాల యందు విద్యార్థినీలకు ఎడ్యుకేషన్ అవేర్నెస్‌తో పాటు జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు, మహిళల భద్రత రక్షణ,100 డైల్ , సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, జరిగినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి వివరించారు. సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల పై, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఏడుకొండలు, షీటీం ఎస్సై నీలిమ పోలీస్ సిబ్బంది గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పార్కులు ఆహ్లాదంగా ఉండాలి : జడ్సీ ఉపేందర్‌రెడ్డి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : పార్కులు పచ్చదనంతో ఆహ్లాదానికి నెలవుగా ఉండాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. అందుకోసం పచ్చదనం పెంపుకు మరింత కృషి జరగాలన్నారు. శేరిలింగంపల్లి జోన్ హౌపరిధిలోని యూసుఫ్ గూడ సర్కిల్‌లో కృష్ణకాంత్ పార్కు ,యూసుఫ్ గూడ బస్తీ, బోరబండ, ఆర్‌కే కాలనీ , కల్యాణ్ నగర్‌లలో అధికారులతో కలిసి జడ్సీ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణకాంత్ పార్కు ఎంతో చారిత్రాత్మకమైనదని దాని ప్రత్యేకతను కాపాడుకుంటూ మరింతగా పచ్చదనంతో ఉట్టిపడేలా చర్యలు చేపట్టాలన్నారు. పార్కులోపల ఎటువంటి చెత్త సహా గ్రీన్ వేస్ట్? లేకుండా చూడాలని, చెట్లను సంరక్షణకు నిరంతరం చర్యలు తీసుకుంటూ నూతన మొక్కలను నాటాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. వాకింగ్ సహా కుటుంబంతో సేద దీరేందుకు వచ్చే ప్రజానీకం పార్కులోపలి పచ్చదనంతో ఎంతో ఆహ్లాదాన్ని పొందేలా తీర్చిదిద్దాలన్నారు. కాలనీలలో పారిశుద్ధ్య పనులను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని వ్యర్థాలను ఎప్పటికపుడు తొలగించాలని సూచించారు. రహదారులపై వరద నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, గుంతలను ఎప్పటికపుడు పూడ్చివేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ఎంటమాలజీ ఆధ్వర్యంలో తగు నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. ఆయన వెంట డీసీ నాయక్ , అనీల్‌కుమార్, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో బానెట్?పై కూర్చోవద్దన్నందుకు.. కండక్టర్‌ను చెప్పుతో కొట్టిన మహిళ!

నమస్తే హైదరాబాద్ : అల్లరిమూకలు చెలరేగిపోయారు. మహిళకు మర్యాద ఇవ్వలేదంటూ ఆర్టీసీ బస్సుపై తమ ప్రతాపం చూపించారు. కండక్టర్‌పై దాడి చేసిన వ్యక్తి, అడ్డొచ్చిన ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేశారు. ఈ ఘటన వరంగల్ జిల్లాలో వెలుగు చూసింది.ఆత్మకూరు మండలం భూపాలపట్నం జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సులో మహిళ ప్రయాణికురాలి బంధువులు వీరంగం సృష్టించారు. హన్మకొండ డిపో నుండి ఏటూర్‌నాగారం వెళుతుండగా ఆత్మకూరులో వాగ్వాదం జరిగింది. మొదట మహిళా ప్యాసింజర్ తో కండెక్టర్ కు తలెత్తిన వివాదం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుల దాకా వెళ్ళింది. ఏటూర్‌నాగారం వైపు వెళ్తున్న మహిళ ప్యాసింజర్ బస్సులో సీటు లేకపోవడంతో డ్రైవర్ పక్కన ఉండే ఇంజన్ బానెట్‌పై కూర్చున్నారు. అయితే అక్కడ కూర్చొవద్దని వారించిన కండక్టర్.. మహిళతో వాగ్వివాదానికి దిగాడు. అయితే ఇక్కడే కూర్చుంటానని మహిళా ప్యాసింజర్ దురుసుగా వ్యవహారించింది. దీంతో మహిళా ప్యాసింజర్‌పై స్థానికంగా ఉన్న ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు బస్సు కండక్టర్. ఈ విషయాన్ని తన కుటుంబసభ్యులకు చేరవేసింది సదరు మహిళ. దాంతో దాదాపుగా ముప్పై కిలోమీటర్ల తరువాత బస్సును వెంబడి అడ్డుకున్నారు మహిళ కుటుంబసభ్యులు. బస్సుకు బైక్ అడ్డుగా పెట్టి కండక్టర్ పై దాడికి దిగాడు మహిళా ప్యాసింజర్ కొడుకు మోహన్. కాగా, ఈ ఘటనపై ములుగు జిల్లా కేంద్రంలో మరోసారి కేసు నమోదు చేశారు పోలీసులు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడికి పాల్పడిన మోహన్ కమలాపూర్ మండల వాసిగా గుర్తించారు.

# చౌదరిగుడలో టీచర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

## నూతన కమిటీ అధ్యక్షుడిగా వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా రాళ్ల బండి కిరణ్ కుమార్





మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం లోని చౌదరిగుడా గ్రామంలో 30-7-2024 రోజున స్థానిక క్రికెట్ గ్రౌండ్ ఆవరణలోనే శోభమిని ఫంక్షన్ హాల్ లో ఎన్ సి టి ఏ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. 200 మంది పైగా ఉపాధ్యాయులు మరియు రిటర్మెంట్ టీచర్స్ ఇందులో సభ్యులుగా ఉన్నారు. స్థానిక చౌదరి కూడా కొర్రెముల, జోడిమెట్ల, వెంకటాపురం నివాసంలో ఉండే టీచర్స్ ఐక్యత సహకారం, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన ఈ సంఘంలో పరపతి సహకార సంఘం కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుంది. సంఘం మాజీ అధ్యక్షుడు పాలడుగు రవీందర్ రెడ్డి 115 గజాల స్థలం సంఘం కార్యాలయ ఏర్పాటుకు చౌదరిగుడాలో విరాళంగా ఇవ్వడం జరిగింది. సంఘం సభ్యులు రవీందర్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ గౌరవ సలహాదారులు వ్యవస్థాపకులు అధ్యక్షులు తొంట సత్యనారాయణ, మాజీ కార్యదర్శి పట్ల రమేష్ మైలారం సత్తయ్య, మాజీ ఉపాధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, సీనియర్ గౌరవ సలహాదారు శ్రవణ్ కుమార్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సన్మాన గ్రహీతలు పాల్గొనడం జరిగింది. ఓూతన కార్యవర్గంలో అధ్యక్షుడుగా వనం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎర్రబెల్ల నాగమల్లు, ముక్కర్ల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శులు దొడ్డి రవి, పి శివ నారాయణ, కోశాధికారి తొంట కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ నోముల రాములు, భాగ్యలక్ష్మి, గౌరవ సలహాదారులు తొంట సత్యనారాయణ, పాలడుగు రవీందర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, భాను ప్రసాద్, శ్రవణ్ కుమార్.

# స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 31: 2024-2025 విద్యాసంవత్సరంలో మొదటి కాంప్లెక్స్ సమావేశం తుంగతుర్తి మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి బోయిని లింగయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతీయ స్థాయిలో నిర్వహించే ఎన్ఎఎస్-2024(నేషనల్ అచీవ్ మెంట్ సర్వే )సర్వే కు అన్నీ పాఠశాలలలోని 3వ తరగతి విద్యార్థులను సంసిద్ధులను చేయాలని కోరడంతో పాటు ఉపాధ్యాయులు అందరూ తప్పకుండా సమయపాలన పాటించాలని, విద్యా పరమైన ఆన్లైన్ రిపోర్ట్స్ సకాలంలో పంపించాలని, విద్యార్థుల వివరాలు తప్పకుండా ఆన్లైన్లో ఎంటర్ చేయాలని, ముఖ్యంగా మధ్యాహ్న భోజనం పట్ల, పాఠశాల ఆవరణలో ని పిల్లల పట్ల తగు శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులందరికి తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ చంద్రునాయక్ , గెజిటెడ్ హెడ్మాస్టర్లు లు ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, వెంకట్రామ నర్సమ్మ, ఉషారాణి లు మాట్లాడి తగు సలహాలు, సూచనలు చేశరూ.. అలాగే ఆర్ పి లుగా సిహెచ్.శ్రీరాములు , పి.కాంతారెడ్డి , ఆర్.మహేందర్ , జి.ఆంజనేయులు ఎన్ఎఎస్-2024 గురించి వివరించడం జరిగింది.. ఈ సమావేశం లో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# త్రిప్ట్ పథకం నిధుల విడుదల పట్ల గాడిపల్లి కృతజ్ఞతలు



నమస్తే హైదరాబాద్ : చేనేత, పవర్లూమ్ కార్మికులకు త్రిప్ట్ పథకం స్కీం కు సంబంధించిన ప్రభుత్వం వాటా ఆరు నెలల నిధులు బుధవారం రిలీజ్ చేయగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏముల రేవంత్ రెడ్డి కి, సహకరించిన చేనేత వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి, చేనేత పవర్లూమ్ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో మాట్లాడి సమస్యలకు పరిష్కారం చూపిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం లకు రఘునాథపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ లు బుధవారం ధన్యవాదాలు తెలిపారు.

# సైబర్ నేరాలు డ్రగ్స్ పై విద్యార్థులకు పోలీసుల అవగాహన......



నమస్తే హైదరాబాద్ : రాజాపేట, జూలై 31 రాయల్ పోస్ట్ న్యూస్ / రాజాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసు బృందం రాజు నాయక్ శ్రీనివాసులు సైకిళ్లపై గ్రామంలో తిరుగుతూ గస్తీలు నిర్వహిస్తున్నారు. బుధవారం రాజపేట లోని ఉన్నత పాఠశాలల బాలికలకు సైబర్ నేరాలు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. సిపి ఆదేశాల మేరకు రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సైకిళ్లపై రాజాపేట లోని అన్ని గల్లీలలో తిరుగుతూ శాంతిభద్రతలను కాపాడేందుకు తమ విధులను నిర్వర్తించారు. గ్రామంలో అనుమానితులు, రాత్రి వేళలో అకారణంగా తిరిగేవారు తమ దృష్టికి వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని వారు కోరారు. చైనీస్ మ్యాచింగ్ ఇతర దొంగతనాలు విషయాలపై పోలీసు బృందం రాజు నాయక్ శ్రీనివాసులు గ్రామస్తులకు వివరించారు. సైకిళ్లపై గ్రామంలో అన్ని వాడలలో రాత్రి వేళలో తిరుగుతున్న పోలీసులను గ్రామస్తులు అభినందించారు.

# శంకర్పల్లి మండలం మోకిల గ్రామంలో అక్రమ మద్యం స్వాధీనం : ఎస్సై కోటేశ్వరరావు




నమస్తే హైదరాబాద్ : శంకర్పల్లి మండలంలోని మోకిలా గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి కేకే ఫుడ్ కోర్ట్ లో ఈరోజు సాయంత్రం మోకిలా పోలీసులు అక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని పట్టుకున్నారు. ఈ యొక్క కేకే ఫుడ్ కోర్ట్ నడుపుతున్నటువంటి వ్యక్తులు, రాజు, మరియు ప్రశాంత్ కుమార్ జానా,తండ్రి, బిరాబర్ జాన, వయసు 42 సంవత్సరాలు, వాళ్లని మోకిలా పోలీసులు పట్టుకుని సుమారుగా 50 నుంచి 60 బాటిల్స్ మద్యం బాటిల్ లను స్వాధీనపరుచుకున్నారు. ఈ యొక్క మద్యం బాటిళ్లు వివిధ బ్రాండ్లలో ఉన్నాయని ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. ఇద్దరు వ్యక్తులని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మోకిలా ఇన్స్పెక్టర్ వీర బాబు గౌడ్, మోకిలా ఎస్సై కోటేశ్వరరావు, తెలిపారు.

# బీసీల లెక్కలు తీయకపోతే పార్టీల లెక్కలు తేలుస్తాం

సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో బీసీల లెక్కలు తీయకపోతే ప్రభుత్వాలు రాజకీయ పార్టీల లెక్కలు బీసీలందరం ఏకమై తేలుస్తామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. గత పక్షం రోజుల క్రితం కామారెడ్డిలో ప్రారంభమైన సమగ్ర కులగణన సాధన యాత్ర బుధవారం కరీంనగర్ లో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు




సభలో శేఖర్ సగర మాట్లాడుతూ తెలంగాణలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని తెలంగాణ సాధారణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. కూలగణన చేపడతామని క్యాబినెట్ నిర్ణయం తీసుకొని అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ కులగణన చేపట్టడానికి తాత్సారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. సమగ్ర కులగణన చేపట్టడం ద్వారా కొన్ని ఆధిపత్య కులాల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందనే భయంతోనే కొన్ని రాజకీయ పార్టీల నాయకులు కుల గణనను చేపట్టకుండా కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపల కులగణన పూర్తి చేసి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు వేయించుకొని అధికారంలోకి రావడం కోసమే అబద్ధపు ప్రచారం చేసిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెంటనే సమగ్ర కుల గణన చేపట్టి తెలంగాణలో బీసీల రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు. కులగణన చేపట్టకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతామని ప్రభుత్వం ముందుకెళితే ఇక రాజకీయ పార్టీల లెక్క ఏమిటో బీసీలంతా ఏకమై తేల్చడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. స్వాతంత్రం వచ్చిన నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నుంచి మొదలుకొని నేటి వరకు అన్ని రాజకీయ పార్టీలు ఆయా పార్టీల నాయకులు బీసీలను మోసం చేస్తూ అధికారం కోసం బీసీలను కేవలం ఓటర్లుగా వాడుకొని వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక భవిష్యత్తులో ఇదే విధానాన్ని అవలంబిస్తామంటే అన్ని రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పక తప్పదని అందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలందరూ ఏకమవ్వడానికి సిద్ధమవ్వాల్సిందేనని పిలుపునిచ్చారు. త్వరలో హైదరాబాదులో లక్ష మంది బీసీల మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సగరులంతా తరలి రావడానికి సిద్ధమేనని తెలియజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల ఐక్యవేదిక చైర్మన్ కుందారం గణేశా చారి, కన్వీనర్ బాలగోని బాలరాజ్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, జాతీయ యువజన సంఘం అధ్యక్షులు శ్యాంకుర్మ, బిసి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు బర్ల మణిమంజరి సగర తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్ళు ఈ సస్పెన్స్.. బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక కొలిక్కి వచ్చేనా..?

రాయల్ పోస్ట్ : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రథసారథిపై అధిష్టానం కసరత్తు తుది దశకు చేరింది. కొత్త, పాత వివాదంతో చాలా రోజులుగా తెలంగాణ కమలదళం నలిగిపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో కమలదళపతి నియామకంపై బీజేపీ అధిష్టానం ఫోకస్? పెట్టింది. లోకల్? బాడీ ఎలక్షన్స్? లో పోటీ చేసి సగం మేర సీట్లు సాధిస్తేనే తెలంగాణలో అధికారం సాధ్యమని భావిస్తోంది. ఇటీవల జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో కార్యకర్తలను గెలిపించుకుంటామని బీజేపీ ఎంపీలు.. శపథం చేశారు. ఆలోచన ఘనంగానే ఉన్నా.. కార్యక్షేత్రంలో కమలనాథుల అడుగు ముందుకు పడలేదు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం చాలా మంది నేతలే పోటీ పడ్డారు. బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్?, ధర్మపురి అరవింద్?, డీకే అరుణ తోపాటు ఎమ్మెల్యే పాయల్? శంకర్?, మాజీ ఎమ్మెల్సీ రామచందర్? రావు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, కల్వకుర్తి నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఆచారి అధిష్టానం ముందు తమ విన్నపాలు విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలోనే షార్ట్? లిస్ట్? తయారుచేసి అభిప్రాయ సేకరణ కూడా పూర్తి చేసింది బీజేపీ హైకమాండ్?. కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా కిషన్? రెడ్డి కొనసాగుతున్నారు. మరోవైపు బీజేఎల్పీ నేతగా మహేశ్వర్? రెడ్డి ఉన్నారు. తాజాగా లోక్? సభలో బీజేపీ విప్?గా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్? రెడ్డికి ఛాన్స్? దక్కింది. బీజేపీ రాష్ట్ర పగ్గాలు రెడ్డిలకు కాకుండా ఇతర వర్గాలకే కేటాయించే ఛాన్స్?



ఉందనే ప్రచారం జరుగుతోంది. బీసీ వర్గం నుంచి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్?, నిజామాబాద్? ఎంపీ ధర్మపురి అరవింద్ మధ్?య తీవ్ర? పోటీ నెలకొంది. మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి ఆల్రాడీ బండి సంజయ్? కేంద్ర మంత్రిగా ఉన్న నేపథ్యంలో.. ధర్మపురి అరవింద్? కు రాష్ట్ర పార్టీ బాధ్యతలు అప్పగించడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇక, ముదిరాజ్? సామాజిక వర్గం నుంచి ఈటల రాజేందర్? వైపే పార్టీ అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. ఈ మేరకు పార్టీ హైకమాండ్? సంకేతాలు కూడా ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు చీఫ్? గెస్ట్? గా వచ్చిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్?.. పార్టీలో కొత్త, పాత వివాదంపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. కండువా కప్పుకున్న రోజు నుంచే పార్టీ నేతగా పరిగణిస్తామన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్?. అంతేకాదు.. ఇటీవల ఎంపీ ఈటల రాజేందర్? సమయం దొరికిన ప్రతీ సందర్భంలోనూ పార్టీ రాష్ట్ర కార్యాలయంలోనే ఉంటున్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో అవినీతి...



నమస్తే హైదరాబాద్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఖర్చు అవినీతిపై మున్సిపల్ కౌన్సిలర్ కు ఎలాంటి సంబంధం లేదని గతంలో మున్సిపల్ మీటింగ్ లో ఖర్చుల బిల్లులు ఆమోదానికి వచ్చినప్పుడు కొంతమంది కౌన్సిలర్లు సమావేశాన్ని బైకాట్ చేసి జిల్లా కలెక్టర్ మాజీ మంత్రి హరీష్ రావు లకు తెలియజేయడం జరిగిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు పేర్కొన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద కౌన్సిలర్లు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ భవనం ప్రారంభోత్సవ ఖర్చులు అప్పటి కమిషనర్ మరియు అధికారులు కలిసి లక్షల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని భవన ప్రారంభోత్సవ సమయంలో జరిగిన ఖర్చులపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరితే కాలయాపన చేస్తూ మామ అనిపించుకున్నారని, మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిని బహిర్గతం చేస్తూ అప్పట్లో అవిశ్వాసం పెట్టాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు... మున్సిపాలిటీలో జరిగిన అవినీతికి కౌన్సిలర్లకు ఎలాంటి సంబంధం లేదని విషయం తెలవని కాంగ్రెస్ బిజెపి నేతలు సోషల్ మీడియా ద్వారా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని కౌన్సిలర్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్యుద్దీన్ బాలమణి శ్రీనివాసరెడ్డి, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, శీర్ల శ్యామల మల్లేశం , బబ్బురి రజిత , కూరాకుల శ్రీనివాస్ , గంగిశెట్టి అర్చన, అత్తిలి శ్రీనివాస్ , షహనాజ్ సమీర్, లక్ష్మీ కిషన్ రెడ్డి, గుంటుకు శిరీష రాజు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..